Estd. 1930. "Zamin Ryot", Nellore. R. No. M. 3152.

8 పేజీలు అణా: A National Kisan Weekly.

# జమీన్‌రైతు

సంపుటం 13
సంచిక 28

శుక్రవారము : నెల్లూరు : 10—7—42

సంపాదకుడు:
నెల్లూరు వెంకట్రామానాయుడు.

## యుద్ధపురాణం

**ఈజిప్టులో జర్మన్ ధాటి ఆగింది - రష్యాలో డాన్‌నది వద్ద భయంకర సంగ్రామం - సెబాస్టపోల్ పడిపోయింది - చీనావారికి అమెరికా విమానజల సహాయం వచ్చింది.**

### రష్యాలో:—

జర్మన్ ఢంకా బజాయిస్తుండిన వేసవియుద్ధం ప్రారంభమైనట్టు వార్తలొస్తున్నవి. ఖార్కోవుకు ఉత్తరదిక్కున కుర్‌స్క్ - ఖార్కోవ్‌ల మధ్యలో బయల్‌గోరోడ్ - వరోనెజ్, ప్రాంతంలో డాన్ నది వైపున తీవ్రయుద్ధం సాగుతున్నది. ఈ వరోనెజ్ పట్టుకున్నామని కూడ జర్మన్ బ్రువులంటున్నారు. ఇక్కడ రైల్వే నాక్రమించి ఉత్తర, దక్షిణ, సైన్యాలవిడగొట్టాలని జర్మన్ తలంపు కాని నదిని దాటడం అంత సులభసాధ్యం కాదు. నది వెడల్పు జాస్తి. రష్యా సైన్యోపకరణాలు తీవ్రంగా ప్రతిఘటిస్తున్నవి. అందువల్ల నదీతరణం కష్టసాధ్యం. అట్లాగూడా జర్మన్‌లు తమ సైన్యాల పీనుగపెంటలమీద నడిచి నదిని దాటామంటారు. అదాటిన సైన్యాన్ని ఏమీ శేషించకుండా హరమార్చామని రష్యావారంటున్నారు. మొత్తం మీద యిక్కడ జర్మన్ బలం ఎక్కువగానే ఉందనీ, తీవ్ర భీకరయుద్ధం జరుగుతున్నదనీ, రష్యన్ సైన్యాన్ని చుట్టుముట్టి హరమార్చాలని జర్మన్ వ్యూహం పన్నుతున్నదనీ, ఇక్కడ పరిస్థితులు సంక్లిష్టంగానే ఉన్నవనీవార్త. ఒక వేళ జర్మన్ తాత్కాలికంగా ముందుకొస్తే మాత్రం ఇక్కడ చచ్చే జనం, ధ్వంసమయ్యే యుద్ధపరికరాలు, జర్మనీ ఎట్లా పూడ్చుకుంటుందా అనేది తీవ్రమైన ప్రశ్నగా వుంది.

ఈ వారంలో సెబాస్టపోలు పడిపోయింది కాని త్వరలోనే తిరుగ ఆక్రమించుకుంటామని రష్యనులు భీష్మప్రతిజ్ఞ చేశారు. ఆ ప్రాంతంనుండి మరేవార్తలులేవు.

### ఈజిప్టులో:—

గత వారాంతంలో జర్మన్ దాడి అలెగ్జాండ్రియాకు పడమర 70 మైళ్ళదూరాన అల్ అమీన్ వరకు వచ్చిందని పాఠకులు చదివారు. కాని అక్కడనుండి తూర్పుకు ఒక అడుగుగూడా జరగనివ్వలేదు. ఇంకా 7 రోజుల వార్తప్రకారం జర్మన్ సైన్యం ఒక అడుగు వెనక్కు వేసిందేకాని ముందుకు నడవలేదని చెప్పారు. బ్రిటీషువారికి అమెరికాబలం వచ్చి అందుకొన్నది. జర్మన్‌కు కొత్తబలమేమీ అందలేదు. పాతబలంలో చాలా యుద్ధపరికరాలు క్షీణించిపోయినవి. ఇటలీనుండి టొబ్రూక్‌కు రెండునావలమీద సప్లయిలు వచ్చినవనే వార్త నిజమైతే జర్మన్ వారికిగూడ సప్లయిలుఅందిన ట్లే [illegible] వచ్చు. కొత్తసప్లయిలు యుద్ధభూమికి చేరే లోపల ఈజిప్టు యుద్ధపరిస్థితి కొంత మారుతుందో

కాని యీవారం బ్రిటన్‌దే పైచెయ్యిగావుంది. జర్మన్ సైన్యానికి మంచినీరు దొరకడం లేదట. టోబ్రూక్ ప్రాంతాన్నుండి వస్తుండిన మంచినీళ్లగొట్టం మనవారు విధ్వంసం చేసినందున మంచినీటి కరవేర్పడింది. మొత్తానికి ఈవారంలో ఈజిప్టుయుద్ధంలో మిత్రమండలికి ధైర్యంవచ్చింది.

### చైనాలో:—

చైనా జనసంఖ్య 45 కోట్లు. మంచూరియా, కొరియా రాష్ట్రాలుగాక గత 5 సం॥ల యుద్ధంలో జపాన్‌వారు సముద్రప్రాంత 7 రాష్ట్రాలు వాని కాధారంతో స్వాధీనపెట్టుకొని ఒక కీలుబొమ్మప్రభుత్వాన్ని స్థాపించారు. కాని సముద్రప్రాంత రేవుపట్నాలేకాని ఆ రాష్ట్రాలంతా జపాన్ స్వాధీనపడలేదు. పసిఫిక్ యుద్ధానంతరం వారి టోకియోహామా విమానదాడి జరిగిన మీదట జపానుకు సమీపంలోవుండే చైనా కమ్యూనిస్టు సైనికుల స్వాధీనంలో నింగ్పో, షెంగ్సీ అనే రెండురాష్ట్రాలుమాత్రమున్నవి.

మహమ్మదీయ నాయకుడు మాయ్ పెంగ్‌సీ స్వాధీనంలో వుండేది జర్ వాన్ రాష్ట్రంమాత్రం కాని ఇప్పుడు ఈమహమ్మదీయ నాయకుడుగూడ చెంగ్-కైషేక్‌తో చేయి కలిపి కుడిభుజంగా యుద్ధం నడుపుతున్నాడు. రష్యాద్వారా మిత్రమండలి సప్లయిలు పంపడానికి ఈ మహమ్మదీయ రాష్ట్రంగుండానే చైనాకు చేరవలసి వుంటుంది. ఈదారిని బంపమని ఈమధ్య చైనా శాసన సభాధ్యక్షుడుగూడ మిత్రమండలి నర్థించాడు.

చైనా పరిస్థితులు ఈవిధంగావున్నా ఇతర సప్లయిలు చేరకపోయినా, 5 సం॥లు నిలబడి నవీన యుద్ధపరికరాలుగల జపాన్‌తో పోట్లాడుతూ, ఈనాటికి తలవంచక, జపాన్‌కు లెక్కచెయ్యక, అదరక బెదరక, తమపని తీర్చుకునియుండా ఉన్నదంటే వీర, ధైర్య, సాహసోపేతులైన చైనాప్రజల ఎం తైనా కొనియాడవలసి యున్నది.

జూలై 1 తేదీనుండి అమెరికావారి విమానబల సహాయమొచ్చింది. హాంకో, నాంచాంగు, కాంటన్, వుంచాంగులోని, జపాన్ విమానాశ్రయాలమీద తీవ్రంగా బాంబులేస్తున్నవి. కియాంగ్సీ, హూనాన్ రాష్ట్రాలలో ఆకాశాధిపత్యంవహిస్తున్నవి. చెకియాంగ్ రాష్ట్ర ముఖ్యపట్టణమైన కిన్వాకు 30 మైళ్లలో జపాను స్వాధీనంలోనున్న

యుంకాంగు పట్నాన్ని చైనీయులు తిరిగి పట్టుకున్నారు. దానికి తూర్పున జపాన్ స్థావరముగు హిస్మిమీదకూడ ఒత్తిడిచేస్తున్నారు. అసలు జపాన్‌కు దగ్గరగా సముద్రప్రాంతమైన చైనాలో చెకియాంగు రాష్ట్రంలోనే జపాన్‌కు స్థావరం చిక్కనీయకుండా చైనీయులు తిరుగా పట్నాలను స్వాధీన పెట్టుకుంటున్నారంటే ఆధునిక యుద్ధపరికరాలు లేకపోయినా మొటుగా పోరాడి విజయాన్ని పొందుతున్న చైనా సైనికుల ప్రతిభను మెచ్చుకోవాలె. అమెరికా విమానబల సహాయం వచ్చిందిగాన ఇక చైనీయుల విజృంభణ జాస్తిగానే వుండవచ్చు.

### ఈ వారంలో:—

కావున యీవారంలో యుద్ధపరిస్థితులను సింహావలోకనంచేస్తే ఈజిప్టులో యుద్ధం స్తంభించి ఉందనీ, రష్యాలో సెబాస్టపోలు పడిపోయి, ఖార్కోవుకు ఉత్తర, తూర్పున డాన్‌నదివద్ద భయంకరమైన యుద్ధంజరుగుతున్నదనీ, చైనాలో చెప్పతగినంత జపాన్ విజయాలు లేకపోవటమేగాక జపాను స్వాధీనపట్టణాలు చైనీయులే పట్టుకుంటున్నారనీ, అమెరికా విమానబల సహాయం చైనాకు చేకూరిందనీ తెలుస్తుంది.

మొత్తానికి ఈ వారం లాభనష్టాలు తేల్చిచెప్పతగిన పెద్దపద్దులేమీ లేవు.

*

జర్మన్‌వారు డాన్‌నదిని దాటామని అనటంలో ఒకచోట దాటారనీ, పలుచోట్ల దాటారనీ సంకేతాలుగూడా లేవారనీ పలువార్తలొస్తున్నవి. ఒకచో టైనా, పలుచోట్లయినా, మొత్తానికి దాటారనవచ్చు.

---

#### చైనాలో జపానువారి నష్టాలు

గత 5 సంవత్సరాల యుద్ధంలో జపానునష్టాల జాబితా చదువుకోండి—

| | |
|---|---|
| జపాను సైనికులు చచ్చింది | 10 లక్షలు |
| దెబ్బలు తిన్నది | 15 లక్షలు |
| ఖయిదీలుగా పట్టుబడ్డది | 20,925 మంది |
| 5 సం॥లలో చేసిన పెద్దయుద్ధాలు | 14 |
| గొరిల్లా యుద్ధాలు | 10,375 |

జపానుని కదలకుండా చేసిన వివరం.

| | |
|---|---|
| కాల్బలడివిజన్లు | 80 |
| అశ్వికదళసైన్యం రెజిమెంట్లు | 15 |
| విమానములు | 1000 |

— —



రష్యా సహాయార్థం బ్రిటిషు రైల్వేపనివారు రాత్రింబగళ్లు పనిచేసి 2 వారాల్లో 1000 వాగన్లు తయారుచేశారు. ఇతరసమయాల్లో వీటితయారుకు ఒక్కసంవత్సరం పట్టేది.

కోస్తారాష్ట్రాల నంతాగూడా స్వాధీనపెట్టుకోవాలని సంకల్పించి [illegible] యుద్ధం సాగిస్తున్నది. గత 5 సం॥ల యుద్ధంలో చచ్చింది గాని, దెబ్బల్ తిన్నది గాని 25 లక్షల జపాన్ సైన్యం ఉంటుందని లెక్క తేల్చారు.

ఇక జంగ్ కైషేక్ స్వాధీనంలో విస్తృతంగా ఉన్నవి 8 రాష్ట్రాలు. ఇందులో 1 రాష్ట్రంలో మాత్రమే యుద్ధం జరుగుతున్నది. ఇతనికి 35 లక్షల సుశిక్షిత సైన్య మున్నట్టు జపానే చెప్పుకున్నది.

వి. వి. నాయుడు & సన్సు — బ్రాంచి: ట్రంకురోడ్డులో

[illegible] పెద్దరు, నెల్లూరు.

మా పుస్తకాలషాపుబ్రాంచిని, ట్రంకురోడ్డులో చతుర్వేదుల బిల్డింగులో స్థాపించినాము. మీకు కావలసిన అన్ని పుస్తకాలు మావద్ద దొరకును.

వి. వి. నాయుడు & సన్సు.

## ఎందుకు ఎక్కువపంటలు పండించాలె?

—X—

(1) మనకు బియ్యం తక్కువపడతవి కాబట్టి—
(2) తక్కువపడ్డబియ్యం ఇతరచోట్లనుండి మనకుభర్తీ రాదుకాబట్టి—
(3) తక్కువపడితే పండినధాన్యాన్నే అందరుపంచుకోవాలెకాబట్టి—
(4) అప్పుడు ధనవంతుడు, దరిద్రుడు, ఒకటిగానే రేషనింగ్ పద్ధతిలో బాధపడాలె కాబట్టి—

**ఎక్కువ పంటలు పండించాలె, అప్పుడు ఈ చిక్కులు ఎదుర్కోవు. కావున హెచ్చుపంటలు పండించడానికి అందరు తోడ్పడాలె.**

### ఎన్ని బియ్యం కావాలె?

మన ఇండియాకు సంవత్సరానికి 285 లక్షల టన్నుల బియ్యంకావాలె.

### ఎన్ని తక్కువపడతవి?

ఇవన్నీ మనదేశంలో పండడంలేదు. 14 లక్షల టన్నుల బియ్యం తక్కువపడుతుండినవి. గత సంవత్సరం 9 లక్షల టన్నులబియ్యం తక్కువ పండినవి. కావున 23 లక్షల టన్నులబియ్యం ఈ సంవత్సరం తక్కువపడుతవి.

### ఎట్లా భర్తీ?

ఇదివరకు మనకు తక్కువపడుతుండిన 14 లక్షల టన్నుల బియ్యాన్ని, (276 లక్షల బస్తాలు) బర్మా, సయాం, ఇండోచైనా, జపాన్, మున్నగు స్థలాలనుండి తెప్పిస్తుంటిమి. కాని యుద్ధ కారణంగా ఆ దిగుమతులన్నీ నిల్చిపోయినవి.

### ఎన్ని పండించాలె?

కావున ఈసంవత్సరం పెల్లూరు కొలమాన ప్రకారం ఇండియాలో 46 లక్షల పుట్లు వడ్లు హెచ్చుగా పండిస్తే యీ గొట్టు అణుగుతుంది.

### మద్రాసు.

ఇండియాలో 10 రాష్ట్రాలకుకలిసి 14¼ లక్షల టన్నులు బియ్యంతక్కువపడితే, ఇందులోఒక్క మద్రాసురాష్ట్రానికి మాత్రం సగాటికిపైన అంటే 7¾ లక్షల టన్నుల బియ్యం తక్కువపడుతున్నవి. కావున మనరాష్ట్రంలోమాత్రం ఈ సంవత్సరం 23 లక్షలు టన్నులవడ్లు ఎక్కువపండించాలె.

కావున రైతులు, రైతుసంఘాలూ, జమీందారులు, ప్రభుత్వమూ, అందరు తలకాయలుబట్టుకొని ఆలోచించవలసిన గడ్డుసమస్య ఇది! ఈనాడు ఉదాసీనంగా వదిలితే రేపు కుతిక బట్టుకుంటుంది. సుమా!

*

ఒకవేళ బియ్యం తక్కువపడితే ఏం చేస్తారు అనేది ప్రశ్న?

ఆహారపదార్థాలు తక్కువపడ్డప్పుడు యితర దేశాల్లో ఏం చేస్తున్నారు?

ప్రభుత్వం రేషనింగుపద్ధతిఅముల్లో పెడుతుంది.

అంటే— ఎంత ధనవంతుడికైనా, ఎంత పేదడికైనా, పిచక్షణలేకుండా ఆహారపదార్థం ఉన్నదాన్ని సర్దుతారు.

★

కావున మనదేశంలో ఆ దుస్థితి అనుభవించవక్కరలేదు. కావలసినంత భూమి, కావలసినంత జనం ఉన్నారు. ఈనాటికైనా ప్రభుత్వం కనికరించిండంటే ఏమైనా జరుగుతుంది. రాష్ట్రరైతు సంఘాన్ని, ఆ పెద్దలను రావించి సంప్రతించి అవసర సలహాలు తీసుకొని ప్రభుత్వం వ్యవహరిస్తే బాగుంటుంది.

### కొన్ని సలహాలు.

శాస్త్రోక్తంగానైనా భూములమీద శిస్తులు తగ్గించవలెను, నిరక్షరాస్యతంగా అడవుల్లో గడ్డిని ఉచితంగా, ధారాళంగా మేపుకో నిట్టు చేయవలెను. 10 సం॥లపాటు అయినా ఆభూమి రైతుపాగులో వుండవలెను. భూములు లేనివారికి ఆట్టివి యివ్వవలెను. పెట్టుబడికి సొసైటీలద్వారా వ్యవసాయ ఋణం ఇప్పించవలెను. పండినపంటకు కనీసధర నిర్ణయించవలెను. రైతువద్దనుండి ప్రభుత్వమే ధాన్యాన్నికొని డైరెక్టుగా సప్లయి చేయవలెను. ఏసందర్భంలోగాని రైతుపై జప్తీలు చేయకూడదు. జమీందార్లలో శిస్తులు శాశ్వతంగా సగటున సగానికి తక్కువలేకుండా తగ్గించవలెను. జలాధారాల రిపేరి వెంట వెంటనే చేయించవలెను. యుద్ధం పూర్తి అయ్యేదాకా శిస్తురావాలు, డిక్రీలు, జప్తీలు, యీలాలు నిలుపుదల చేయవలెను. అక్కడుండే గయాళుభూములు, అడవులు, అన్ని విషయాల్లో గూడా తగిన సదుపాయాలు కలిగించవలెను.

ఇట్టి సదుపాయాలు కలిగించనిచో నోటిమాటలతో ఆహారపదార్థాలు పండించమంటే, నానా చిక్కుల పూటితో దిగబడిపోయిన రైతు ఏలా ఎక్కువ పండించగలడు?

— రైతు బాంధవుడు.

— —

### సంవత్సరానికి,
### మనకు ఎన్నిబియ్యం తక్కువ పడతవి?

| రాష్ట్రాలవారిలెక్క | టన్నులు |
|---|---|
| 1. మద్రాసురాష్ట్రం | 7,78000 |
| 2. సంయుక్త రాష్ట్రాలు | 2,05000 |
| 3. బీహారు | 1,91000 |
| 4. హైదరాబాదు (దక్కన్) | 75000 |
| 5. బెంగాలు | 64000 |
| 6. మైసూరు | 48000 |
| 7. రాజపుత్రస్థానం | 31000 |
| 8. ఢిల్లీ | 11000 |
| 9. సెంట్రల్ ఇండియా | 14000 |
| 10 సరిహద్దు రాష్ట్రాలు | 6000 |
| జాబు | 14,23000 |

### ఢక్కాలో మళ్లీ సంక్షోభ.

ఢక్కాలో 4 తేది 3 గంటకు కర్ఫ్యూతో పొడవబడ్డారు. దానిమీదట జిల్లామేజస్ట్రేటు 72 గంటలసేపు కర్ఫ్యూఉత్తరువు అమల్లో పెట్టాడు.

1941 లో ఢక్కాను సంక్షోభస్థలంగా నిర్ణయించి సంక్షోభప్రాంతాల అర్డినెన్సును ఢక్కాకు అమలుపెట్టి 5000 రూ॥ సమిష్టి జుల్మానా వేశేటప్పటికి సంక్షోభ అంతరించింది. ఇప్పుడు గూడ అదే అర్డినెన్సును ఢక్కా మునిసిపాలిటీకి అమలుపరిస్తే పులుసు అణుగుతుందని బెంగాలు ప్రభుత్వం నిర్ణయిస్తున్నదట.

—


# కేరళవిలాస్

ట్రంకురోడ్డు — నెల్లూరు.

నెల్లూరులో వుండిన కేరళవిలాస్ మిలిటరీ హోటలు ట్రంకురోడ్డులోని సౌందర్య మహాలులోకి మారింది. నెల్లూరులో బ్రాహ్మణేతరులకు అన్ని సౌకర్యాలు కూర్చే హోటలిదొక్కటే. ఇందు కాఫీ, ఫలహారాలు, భోజనం, కేడిసిక్ల పానం, విడిదికు గదులు అన్నివసతులున్నవి. తాము నెల్లూరువస్తే మాహోటలుకు తప్పక వచ్చి మమ్ము ప్రోత్సహించండి.

విధేయుడు,

వి. నారాయణ నాయర్, ప్రొప్రయిటరు.

# డాక్టర్ శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రి

బెజవాడ (లేక) రాజమండ్రి.

వారి ఔషధములును, గ్రంథములును, అనుభూత ఔషధములును, లోకప్రసిద్ధములు. కావలసినవారు వారికి వ్రాసి తెప్పించుకొనవచ్చును. మరియు వారిస్టాకిస్టుల అందరివద్దనుకూడ లభింపగలవు.

**కొనేటప్పుడు ట్రేడు మార్కు గమనింపుడు**

# జామాఆయిల్

వివిధరకముల నొప్పులకును, బాధలకును.

అన్నిచోట్ల అమ్మబడును.

**అమర్‌చెంద్, శోభాచెంద్ P.T. మదరాసు.**

"నకలు మందులనుచూచి మోసపోకుడు




# అమృతాంజనము

అన్నినొప్పులను నిర్మూలించుటయందు

**40** సంవత్సరములుగా ప్రఖ్యాతి గాంచిన

దివ్యామృతము

అమృతాంజన్ లిమిటెడ్: బొంబాయి, మద్రాసు, కలకత్తా.

మునిపుంగవుని మహామహిమ.



# రు 5000 బహుమతి

24 ఘంటలలో మీరు యౌవనులు కావచ్చును.

"గోల్డన్ పిల్స్" ఆశ్చర్యకరమైన శాస్త్రపరిశోధన. దీనిని సేవింప మొదలుపెట్టిన 24 గంటలలోనే 15 సం॥ల చిన్నవారగుదురు. ఆశ్చర్యమును కలిగించును. దేహదార్ఢ్యము, శక్తి ఏర్పడును. నీరసము, జ్ఞాపకశక్తితగ్గుట, నిద్రపట్టకుండుట, మానసిక శారీరకబలహీనత మున్నగువాటివలన బాధపడుచుండిన మీకు క్రొత్త ఆశవృద్ధి. ప్రసిద్ధిగాంచిన యీమందు మీకు యౌవన పటుత్వమునిచ్చును. దీని అద్భుతప్రభావమును స్వీట్జర్లండులో మొక్కలపైనను, చెట్లపైనను వాడిచూచిరి. వాడినఆకులు గూడ మళ్లీ మామూలురంగునుపొందినవి. దీనిని సేవించిన ముఖలావణ్యము అవయవసౌష్ఠవము నూటికి నూరు రెట్లధికమగును. వెంటనే "గోల్డన్ పిల్స్" సేవింప మొదలిడుడు. మందు సేవించుటకు ముందు మీ తూనికచూచి తర్వాత వారముతాళి తేడా గమనించండి.

హెచ్చరిక:- మా అద్భుతపరిశోధనలో ప్రభావములేదని ఋజువుచేయు రొఖరికైనను రు 5000 లు రొక్కము బహుమతి యొసంగబడును. స్త్రీ పురుషులప్రేమ విజృంభింపచేయుటకు యింతకంటె వేరొక్కటి లేదు.

30 దినాలు సీసా 5—0—0
15 దినాలు ,, 3—0—0

డా॥ ఎ. సాంబమూర్తి, చికాకోలు.

